
# మరణం తర్వాత...?


— కుమార్ లియో

తాజ్‌మహల్ ఇన్‌స్టంట్ టీ బ్యాగ్‌ను వేడిపాలలో 'డిప్ డిప్'మనిపించి, సిప్‌చేస్తూ, సెలవు కాబట్టి 'సండే క్రానికల్' ముందు పడేసుకొని హెడ్ లైన్స్ స్కాన్ చేస్తున్నాను. నాలుగోపే జీలో ఒక డిస్‌ప్లే అడ్వర్టైయిజ్‌మెంట్ నాదృష్టిని ఆకర్షించింది. అందంగా టైప్‌సెట్ చేసిన ఆ ప్రకటనను కుతూహలంగా రెండుసార్లు చదివాను.

అతీంద్రియ శక్తులపై హైద్రాబాద్‌లో రెండురోజుల అంతర్జాతీయ సదస్సు ఎప్పుడు, ఎక్కడ జరిగేది, అలాగే దేశ విదేశాలలోని ప్రముఖులు వివిధ అంశాలపై ఇచ్చే ప్రసంగాల వివరాలను ప్రచురించారు. ఆది, సోమవారాలు జరిగే సదస్సులో టెలిపతీ, ప్రికగ్నిషన్ వంటి అంశాలతో పాటు డా.శశికుమార్ పాండేగారిచే 'లైఫ్ ఆఫ్టర్ డెత్' అన్న శీర్షికపై ప్రసంగం నన్ను విశేషంగా ఆకర్షించింది. నాకు మొదటి నుంచీ డా. పాండే పుస్తకాలంటే వల్లమాలిన అభిమానం. ఆయన, అతీంద్రియ శక్తులపై ఇంగ్లీష్‌లో వ్రాసిన ఎన్నో పుస్తకాలు చదివాను. అలాంటిది డా.పాండేను ప్రత్యక్షంగా చూసి, వారి ప్రసంగం వినే భాగ్యం కలగబోతున్నందుకు నేనెంతో ఆనందించాను. సెమినార్ జరిగేది హోటల్ గ్రాండ్ కాకతీయలో. సెమినార్ నిర్వహిస్తున్న 'ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పారాసైకాలజీ' హైద్రాబాద్ ఛాప్టర్ ప్రెసిడెంట్ రమేష్ నాకు మంచి ఫ్రెండ్. వెంటనే వాడికి ఫోన్ చేసాను. విషయం చెప్పి సెమినార్‌కు పాస్ కావాలన్నాను. ''నోప్రాబ్లెమ్! సెమినార్ టైంకు వస్తే, పాస్‌తీసి ఉంచుతానన్నాడు.

వృత్తిరీత్యా ఛార్టర్డ్ ఎకౌంటెంట్‌నయినా చిన్నప్పట్నించీ నాకు పారసైకాలజీ అంటే ఎంతో అభిమానం. మన ముక్కు, కళ్ళు, చెవులు లాంటి పంచేంద్రియాల ప్రమేయం లేకుండా జరుగుతున్న, జరగబోయే సంఘటనలను చూడగల్గటం, వినగల్గడం లాంటి అద్భుత ప్రక్రియల్ని అతీంద్రియశక్తులు లేదా 'ఎక్స్‌ట్రాసెన్సరీ పర్సెప్షన్స్' అంటారు. దీన్నే సిక్స్‌సెన్స్ అని కూడా అంటారు. ఈ సబ్జెక్ట్‌మీద నేను చాలా పుస్తకాలు చదివాను కానీ డా.పాండేలాగ ఈ ఫీల్డ్‌లో రీసెర్చ్ చేసిన వారు ఎవరూ లేరని నా అభిప్రాయం. డా.పాండే స్వయంగా ఎన్నో 'ఇ.ఎస్.పి' ఫీట్లు చేశారు. చేతితో తాకకుండా కేవలం మైండ్ పవర్‌తో, స్టెయిన్‌లెస్ స్టీల్ స్పూన్లు, ఫోర్క్‌లు వంచడం, విరగ్గొట్టడం. ఆయన టీవీలో డెమాన్‌స్ట్రేషన్ చేసినప్పుడు ఒక మిరకిల్ జరిగింది. టీవీలో ఆయన ప్రోగ్రాం చూస్తున్న ప్రేక్షకులందరి ఇళ్ళలోని స్పూన్లు కూడా వాటంతట అవే వంగిపోయాయి. ఈ అద్భుతాన్ని అన్ని పేపర్లలోనూ ప్రముఖంగా ప్రచురించారు. ఈ విషయంపై వివరణ ఇస్తూ, డా.పాండే, ఇలాంటి శక్తులు ప్రతిమనిషిలోనూ దాగి ఉన్నాయని, సాధన ద్వార ఎవరైనా ఇలాంటి అద్భుతాలు చేయవచ్చని చెప్పడం నన్ను మరింత ఆకర్షించింది. దాంతో నేనాయనకు ఏకలవ్య






## పోస్ట్‌మేన్‌కి ఉత్తరం

మనదేశంలో పోస్ట్‌చేసిన ఉత్తరాలు నత్తనడక నడుచుకొంటూ ఎంతో ఆలస్యంగా జేర్తాయని మనం అనుకొంటూ ఉంటాం. అవునా? అయితే ఈ ఉత్తరాల ఆలస్యం విదేశాల్లో సహితం ఉంది. పశ్చిమజర్మనీలో ఉన్న నోర్‌బర్ట్ ముల్లర్ అనే అతనికి ఓ బంధువు వ్రాసిన ఓ పోస్టుకార్డ్ 13 సం.రాల తర్వాత అందింది. ఈమధ్యకాలంలో పోస్టల్‌శాఖ వారు, పోస్టుకార్డుపై పెంచిన ధరను కార్డు అందుకొన్న నోర్‌బర్ట్‌వద్ద ముక్కుపిండిమరీ వసూలు చేశారు. మరొక తమాషా ఏమంటే, నోర్‌బర్ట్ ఎవరో కాదు- సాక్షాత్తూ ఓ పోస్టుమానే!

## వెలుతురు!

మనందరికీ రకరకాల ఎలర్జీల గురించి తెలుసు. అయితే, వెలుతురు వలన ఎలర్జీకి గురి అయిన వారిని గురించి వినలేదుగదూ! ఇంగ్లాండులోని సాల్టినీలో కేట్‌గ్రీన్ అనే 20 సం.రాల యువతి ఉంది. ఆమె 9 నెలల వయస్సునాటి నుంచీ వెలుతురు చూడగానే ఎలర్జీకి గురి అవుతూ ఉంది. ప్రపంచంలో ఇటువంటి వ్యాధిగ్రస్తులు 51 మంది ఉన్నారట. ఈ ఎలర్జీకి మందులేదని శాస్త్రజ్ఞులు అన్నారు. 5 సం.రాల వయస్సులోని వారి చర్మంపై ఉన్న చర్మంవలె, కాటీగ్రీన్ చర్మం ఉంటుంది. వెలుతురు చూడలేకపోవడం, వెలుతురువలన ఎలర్జీ రావడం అంటుంటేనే, వినడానికి బాధాకరంగా ఉందిగదూ? వెలుగులేని జీవితం ఎంతటి దుర్భరం.

- కొడిమెల




శిష్యుణ్ణైపోయాను. ఓ శుభముహూర్తాన, ఓడజను స్పూన్లు ముందర వేసుకుని, ప్రయోగాలు మొదలుపెట్టాను. వాటిని తాకకుండా కేవలం మనోశక్తితో వంచటానికి కొన్ని నెలలుపాటు విశ్వప్రయత్నాలు చేశాను. లాభం లేకపోయింది. స్పూన్లు వంకరపోలేదు సరికదా నాకు మాడు పగిలేలా తలనొప్పి వచ్చి విపరీతంగా అలసట అనిపించేది. కానీ నేను మాత్రం నా ప్రయత్నాలు మానలేదు.

ఒకరోజు ఇల్లు సర్దుతూ ఉంటే పాత హెచ్.ఎమ్.టి. మెకానికల్ వాచ్- 20 ఏళ్ళ క్రిందటిది- కనిపించింది. వెంటనే నాకో ఆలోచన తట్టింది. వాచ్‌ను టేబుల్‌మీద ఉంచి, నాచూపుడు వేలును సెకెండ్ ముల్లుపై ఉంచి, అటూ ఇటూ కదిపాను. అంతే! సెకెండ్స్ ముల్లు తిరగసాగింది. నా ఆశ్చర్యానికి అంతులేదు. ఈసారి ఆగిపొమ్మన్నట్లుగా మానసికంగా ఆదేశాలిచ్చాను. ముల్లు ఆగిపోయింది. నాకు ఎంతో థ్రిల్ అనిపించింది. వాచిని చేతుల్లోకి తీసుకొని గట్టిగా షేక్‌చేసి చూశాను. ముల్లు కదలలేదు. మళ్ళీ టేబుల్ మీద పెట్టి తిరుగు! అన్నట్లు చూపుడువేలితో సంజ్ఞ చేశాను. ముల్లు మళ్ళీ కదలడం ప్రారంభించింది. అలా మొదలైన నా హాబీ స్పూన్లను వంచడంతో ఆగక, ఒక వేపపుల్ల సహాయంతో, ఎక్కడ బావి తవ్వితే నీళ్ళు పడతాయో చెప్పడం వరకూ వచ్చింది. దీన్నే వాటర్ డివైనింగ్ అంటారు.

అలాగ నాకు డా.పాండే అంటే మంచి గురి ఏర్పడింది. పారసైకాలజీ అసోసియేషన్‌లో లైఫ్ మెంబర్‌షిప్ తీసుకున్నాను. సెమినార్‌లో డా.పాండే ప్రసంగించనున్న 'లైఫ్ ఆఫ్టర్ డెత్' అన్న అంశం అనాదిగా మనిషిని వేధిస్తున్న ఓ జటిల సమస్య. మనిషి చనిపోయింతర్వాత ఏమౌతుంది? అసలు ఆత్మ ఉందా? ఉంటే దాని అస్తిత్వం ఏమిటి? లాంటి ప్రశ్నలకు శాస్త్రీయమైన, ఖచ్చితమైన జవాబులు లేవు. ఈ నేపథ్యంలో జరుగుతున్న సెమినార్‌లో ఈ అంశంపై డా.పాండే ఏం చెబుతారో అన్న కుతూహలం నాలో ఎక్కువైంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయన సెమినార్ మిస్ కాకూడదని నిశ్చయించుకున్నాను.

రమేష్ ఇచ్చిన డెలిగేట్ బ్యాడ్జి తగిలించుకుని కాన్ఫరెన్స్ హాల్‌వైపు నడిచాను. సమయం సాయంత్రం 5.50 అయింది. సరిగ్గా 6 గంటలకు సెమినార్ ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర హోంమంత్రి జ్యోతిప్రజ్వలన చేసి సభ ప్రారంభమయ్యాక వెళ్ళిపోయారు. 'మాస్టర్ ఆఫ్ సెరమనీస్' సదస్సు గురించి బ్రీఫ్‌గ ఇంట్రడక్షన్ ఇచ్చి, మొదటి స్పీకర్ గురించి పరిచయ వ్యాఖ్యలు చేయడం, ఆ తరువాత ఒక అమెరికన్ మహిళ 'టెలిపతీ' గురించి ఒక గంట ఉపన్యాసం ఇవ్వడం జరిగాయి.

ఈలోగా ఇద్దరు వ్యక్తులు ఒక వీల్‌ఛైర్‌ను తోసుకుంటూ స్టేజిమీదకు వచ్చారు. వీల్‌ఛైర్‌లో ఓ 70 ఏళ్ళ వ్యక్తి కూర్చుని ఉన్నాడు. ఆయనే డా. పాండేగా నేను గుర్తించాను కానీ 'ఇమ్మోర్టాలిటీ' అనే బుక్ వెనక కవర్ మీద ఉన్న ఫోటోలోలాగా ఆయన అందంగా ఆరోగ్యంగా లేరు. నెలల తరబడి, జబ్బుచేసి మంచంలో ఉన్న రోగిలాగా చాల డల్‌గా చాల వీక్‌గ కన్పిస్తున్నారు. స్టేజ్ మధ్యలో వీల్‌ఛైర్ ఆపారు. ఆయనకు కాలర్‌మైక్ అరేంజ్ చేశారు.

ఎమ్.సి. మాట్లాడుతూ డా.పాండే ఎంతో అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, సెమినార్‌లో పాల్గొనాలనే దీక్షతో కెనడా నుంచి పది గంటల విమాన ప్రయాణాన్ని కూడా లెక్కచేయకుండా వచ్చారని, కానీ బాగా అలసి ఉండటంవల్ల ఆయన సభికుల నుద్దేశించి రెండు మాటలు చెబుతారనీ, ఆయన 'లైఫ్ ఆఫ్టర్ డెత్' పూర్తి ప్రసంగం రేపు ఉంటుందని చెప్పాడు. డా.పాండే శిరస్సువంచి సభకు అభివాదం చేశారు. అంతే! సభికులంతా లేచి నిలబడి దాదాపు రెండు నిమిషాలపాటు హర్షధ్వానాలు చేశారు. అందరి కళ్ళూ డా.పాండేవైపు చూస్తున్నాయి. సభంతా నిశ్శబ్దంగా ఉంది. డా.పాండే సభను కలయజూసి ''గుడ్‌ఈవినింగ్ ఫ్రండ్స్'' అని ఆగారు. ఆయన ఆస్తమా పేషెంటేమో... ఆయాసంగా భారంగా ఆయన ఊపిరి తీసుకోవడం కాలర్‌మైక్ ద్వారా సభంతా వినిపిస్తూంది.

''అయామ్.. హియర్... టు.. ప్రూవ్.. దట్.. దేరీజ్.. లైఫ్... ఆఫ్టర్.. డెత్...'' అంటూ ఇంకా ఏదో చెప్పబోయారు. నోరు విచ్చుకుని పెదవులు కదులుతున్నాయి కాని శబ్దం వినిపించడంలేదు. ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. కానీ మాట పెగలటంలేదు. అంతా రెప్పవాల్చకుండా ఆయన్నే చూస్తున్నారు.

ఇంతలో ఎమ్.సి. గ్లాసులో మంచినీళ్ళు తెచ్చారు. ఆయన తీసుకోలేదు. ఇంతలో ఆయన గొంతులోంచి ''డెత్.. ఈజ్.. నాట్.. ఫైనల్.. లైఫ్.. గోస్... ఆన్.. అండ్.... ఆన్... అండ్----'' అంటూ సడన్‌గా వీల్‌ఛైర్‌లో వెనక్కి వాలిపోయారు.

ఆయన కళ్ళు మూతలుపడ్డాయి. తల పక్కకి ఒరిగింది. నాకు తెలీకుండానే నేను స్టేజీ మీదకి పరిగెత్తాను. ''డా.పాండే ప్రయాణపు అలసటవల్ల కాబోలు స్పృహ కోల్పోయారు'' హడావుడిగా స్టేజిమీదకు వచ్చిన ఎమ్.సి. డెలిగేట్స్‌తో ఎవ్వరైనా డాక్టర్ ఉంటే పాండేగారిని పరీక్ష చేయవలసిందిగా కోరడం- ఒక ఫుల్‌సూటు వేసుకున్న వ్యక్తి స్టేజి మీదకు వెళ్ళటం జరిగాయి. అంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు. పాండేగారిని పరీక్షించిన డాక్టర్ ఆందోళనగా 'హి ఈజ్ డెడ్' అనడం కాలర్‌మైక్ ద్వారా

సభంతా వినిపించింది. హాలులో ఒక్కసారి కలకలం చెలరేగింది. ఇంతలో హోటల్ డాక్టర్ రావడం, స్ట్రెచర్‌పై డా.పాండేను ఎమర్జెన్సీ మెడికల్ రూంకు తరలించడం జరిగింది. ఎవ్వరూ సీట్లలోంచి కదల్లేదు. కొద్ది నిముషాల తర్వాత డాక్టర్ వచ్చి డా.పాండే మరణించిన సంగతి ధృవీకరించారు. వెంటనే సెమినార్‌ను రద్దుచేశారు. హాలు ఖాళీ అయింది.

రమేష్ నన్ను ప్రక్కకు పిలిచి కెనడాలోని డా.పాండే ఇంటికి ఫోన్‌చేసి, ఆయన ఆకస్మిక మరణవార్తను తెలియజేయమని నంబర్ ఇచ్చాడు. నేను కెనడాలోని మాంట్రియల్‌కు కాల్ చేశాను. రెండు నిమిషాల తర్వాత ఫోన్ లిఫ్ట్‌చేశారు. సంభాషణ ఇంగ్లీషులో సాగింది. ''హలో! డా.పాండేగారి ఇల్లేనా?''

''ఎస్''

''చూడండి నేను ఇండియానుంచీ మాట్లాడుతున్నాను. మిసెస్ పాండేగారు ఉన్నారా? వారితో అర్జెంట్‌గా మాట్లాడాలి.''

''అమ్మ ఆరోగ్యం బాగలేదు. నేను పాండేగారి అబ్బాయిని విషయం చెప్పండి.''

''మీకు షాకింగ్‌న్యూస్ చెబుతున్నందుకు చింతిస్తున్నాను. పారాసైకాలజీ సెమినార్‌కు హైద్రాబాద్ వచ్చిన డా.పాండే అకస్మాత్తుగా చనిపోయారు... వారి.. బాడీ..'' ఇంకా ఏదో చెప్పబోతున్నాను. ఇంతలో నా మాటలు కట్ చేస్తూ

''చూడండి మిస్టర్! మీరిలాంటి సిక్‌జోక్ ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. స్టుపిడ్!'' అని కోపంగా అంటూ ఫోన్ పెట్టేశాడు అవతలివ్యక్తి.

నాకు అతడి ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది. కాస్త కోపం కూడా వచ్చింది. చెప్పేది వినిపించుకోకుండా ఏమిటిది?'' అనుకుంటూ మళ్ళీ ఫోన్ చేశాను. వెంటనే ఫోన్ ఎత్తారు.

''హలో! దయచేసి డిస్కనెక్ట్ చెయ్యకండి. నేచెప్పేది పూర్తిగా వినండి. మీకు ఈ విషయం షాకింగ్‌గా ఉంటుందని నాకు తెల్సు. కాని చెప్పడం నా డ్యూటీ. మీ ఫాదర్ డెడ్‌బాడి ఇక్కడుంది. సెమినార్‌లో మాట్లాడుతూ, సడన్‌గ ఆయన మరణించారు కాబట్టి ఆయన బాడీని తీసుకెళ్ళే ఏర్పాట్లు చేసుకోమని'' గబగబా చెప్పుకుపోయాను. మధ్యలో ఎక్కడ కట్ చేస్తారో అన్న భయంతో. లైన్‌లో కాస్సేపు నిశ్శబ్దం రాజ్యం చేసింది. తరువాత అటువైపు నుంచి-

''లిజన్ యూ పంక్! పరాచకాలు ఆడేందుకు మేమే దొరికామా? అసలే మా నాన్నగారుపోయి మేము బాధపడ్తుంటే ఇలాంటి సిక్‌జోక్స్ వేసేందుకు మీకు సిగ్గులేదు? మా నాన్నగారు- ఐ మీన్- డా.పాండే, నిన్న ఉదయం ఇక్కడే, అంటే మాంట్రియల్‌లో గుండెపోటుతో మరణించారు. వారి అంత్యక్రియల్ని ముగించుకుని మేము ఇంటికి వచ్చి గంట అవలేదు. నిన్ననే హైద్రాబాద్‌కు కేబుల్ కూడా పంపించాను. అలాంటిది డా.పాండే ఇండియా వచ్చారు. ఇక్కడ మరణించారు, బాడీ తీసుకుపోండి అని మీరు మాట్లాడుతున్నారంటే- మీకు మతైనా భ్రమించి ఉండాలి- లేదా ఇదో పీడకలైనా అయి ఉండాలి. అంటూ గుబగుయ్యిమనే శబ్దంతో ఫోన్ పెట్టేశాడు. నాకు నిజంగానే మతిపోయినంత పని అయింది. ఫోన్ పెట్టేసి డా.పాండే బాడీ ఉన్న ఎమర్జెన్సీ గదివైపుకు పరిగెత్తాను.

గది లాక్ చేసి ఉంది. డోర్‌ప్రక్కనే ఒక వ్యక్తి స్టూల్ మీద కూర్చున్నాడు. నన్ను చూసి లేచి నిలబడ్డాడు. రూం కీ అడిగాను. లేదన్నాడు. ఇంతలో రమేష్ రొప్పుతూ వచ్చాడు. మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. నాచేతికో కవర్ అందించాడు. అది కేబుల్‌గ్రాం. మాంట్రియల్- కెనడా నుంచి నిన్న ఉదయం పంపించినట్లు పోస్టల్ మార్కు స్పష్టంగా కనిపిస్తోంది. కవర్ విప్పి చదివాను.

''ఈ ఉదయం గుండెపోటుతో డా.పాండే మరణించారని తెలియజేయడానికి చింతిస్తున్నాను-'' వివేక్ పాండే (కుమారుడు) అని ఉంది.

రమేష్ ఇచ్చిన 'కీ'తో ఎమర్జెన్సీ రూం తలుపులు తీసి లోపలికి అడుగుపెట్టాము. గదిలో కిటికీలన్నీ మూసివున్నాయి. ఒక మూల వీల్‌చైర్ ఉంది. పక్కనే స్ట్రెచర్ ఉంది. గది ఖాళీగ ఉంది. డా.పాండే శవం జాడలేదు. గది బైటకు వస్తూ తలుపుదగ్గర స్టూల్ మీద కూర్చున్న వ్యక్తినడిగాను. ''ఎవరైనా వచ్చి డా.పాండే బాడీని తీసుకెళ్ళారా?''

''లేదుసార్! ఎవరూ రాలేదు. రూం లాక్‌చేసిన తరువాత ఇప్పుడు మీరే తలుపు తీయడం,'' అన్నాడు నావైపు అదోలా చూస్తూ. ఇంతలో రమేష్ పిలుపు విని గదిలోకి పరిగెత్తాను. అతడి ముఖం భయాందోళనలతో చెమటలు కారుతున్నాయి. పిచ్చివాడిలా రెప్పవాల్చకుండా దేన్నో చూస్తున్నాడు. నేను అటువైపు చూశాను. గదిలో ఒక మూల టేబుల్ మీద ఒక పాత కంప్యూటర్ ఉంది. దానికి సి.పి.యు., కీబోర్డ్ ఏమీలేవు. అసలు పవర్ కనెక్షన్ కూడా లేదు. కాని కంప్యూటర్ స్క్రీన్ వెలుగుతోంది మా కళ్ళ ముందే ఏవో అక్షరాలు ప్రత్యక్షమయ్యాయి. దగ్గరగా వెళ్ళి చదివాను.


""THERE IS LIFE AFTER DEATH"

- Dr.PANDE

అన్న అక్షరాలు వచ్చి మాయమౌతున్నాయి. నా వెన్నులోంచీ వణుకు తెరలు తెరలుగా వస్తుంది.

★

## వీక్నెస్‌లు



మనలో మన మాట. ఎంతగొప్ప వ్యక్తి అయినా ఏదో ఒక వీక్నెస్ లేకుండా ఎవరూ ఉండరు. యాక్టరైనా, డాక్టరైనా, ఏమైనా... మరి ఎంతో గ్లామరున్న యాక్టర్స్ వీక్నెస్‌లేమిటో తెల్సుకుందామా!

★ నేనన్నదే కరెక్టని వాదిస్తాను. నామాట ఎప్పుడూ తప్పుకాదు. అది ఒకోసారి పెద్దవాళ్ళని నా ఈ వీక్నెస్‌తో బాధపెడతానేమో!

- పవన్ కళ్యాణ్

★ నా వీక్నెస్ అందరినీ త్వరగా నమ్మెయ్యడమే! నామీద ఏమాత్రం కాస్త అభిమానం చూపించినా నేను లొంగిపోతాను. అదే నా వీక్నెస్.

★ నా అందాన్ని ఏమాత్రం పొగిడినా ఐస్‌లా కరిగిపోతాను.

- అంజలా జవేరి

★ నన్ను ప్రేమించే వాళ్ళకోసం ఏమైనా చేస్తాను.

- ఊర్మిళ

★ ఎవరైనా నా దగ్గరకి వచ్చి తమ కష్టాలు చెప్పుకుంటే, ఇట్టే నమ్మేస్తాను. నాకు తోచింది ఇచ్చేస్తాను. తర్వాత అసలుసంగతి తెలుస్తుంది. నా వీక్నెస్ కనిపెట్టారు కదా! అనిపిస్తుంది.

- రవళి

- విరాజి

